APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 30-10-2024 | సంపుటి : 15 | సంచిక : 119 | పేజీలు : 12 | వెల : 5/-



## చిటికెడు పొడికి చీకటి వ్యాపారం!

డ్రగ్స్‌కు అలవాటుపడి చివరకు అమ్మకాలకు దిగుతున్న యువత

2లో



## మన దగ్గరే స్టంట్లు!

- తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గుడ్‌న్యూస్
- రాష్ట్రంలో హార్ట్ స్టంట్ తయారీ పరిశ్రమ
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

2లో

# నవంబర్ 1, మూసీ నది ముహూర్తం!



- ప్రక్షాళన పనుల మొదలుకు తేదీ ఖరారు
- నిర్ణయించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సమయం సస్పెన్స్‌లో పెట్టిన సీఎం
- పనులు మొదలైతే నిలపటం అసాధ్యం
- బాధితులు గోల చేస్తున్నా తగ్గని సర్కార్
- నదికిరువైపులా మరో 15 వేల నిర్మాణాలు
- ఇప్పటికే సుమారు 200 ఇల్లు కూల్చివేత
- నది పరివాహక ప్రాంతంలో గందరగోళం
- కోర్టుకెక్కిన 100 ఇళ్ల యజమానులు
- నిర్వాసితులను బుజ్జగించడం ఎలా?
- రేవంత్ సర్కారుకు ప్రిస్టేజ్ ఇష్యూ!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** మూసీనది పునరుజ్జీవన ప్రాజెక్టు పనులకు నవంబర్ 1వ తేదీన శంకుస్థాపన చేయబోతున్నట్లు స్వయంగా రేవంతే ప్రకటించారు. శంకుస్థాపన చేయబోయే తేదీ చెప్పారు కాని ముహూర్త సమయాన్ని మాత్రాన్ని రేవంత్ సస్పెన్సులో ఉంచారు. మూసీనది పునరుజ్జీవన ప్రాజెక్టును రేవంత్ ప్రభుత్వం చాలా ప్రిస్టేజియస్‌గా తీసుకుంది. ఏ ముహూర్తంలో రేవంత్ ఈ ప్రాజెక్టును ప్రకటించారో? తెలీదుకాని అప్పటి నుండి ప్రతిపక్షాలు నానా రచ్చ చేస్తున్నాయి అలాగే బాధితుల ఆర్తనాదాలతో మూసీనది ప్రాంతం గందరగోళంగా తయారైంది. మూసీనది పరివాహక ప్రాంతంలో 57 కిలోమీటర్లు హైదరాబాద్ నగరం మధ్యలోనే ఉంటుంది. వికారాబాద్ జిల్లాలో పుట్టిన మూసీనది హైదరాబాద్ గుండా నల్లగొండ జిల్లాలోని సూర్యాపేటలో కృష్ణా నదిలో కలుస్తుంది. హైదరాబాద్‌లో 57 కిలోమీటర్లు ప్రవహించే నది పరిధిలోకి 8 అసెంబ్లీ నియోజక వర్గాలు వస్తాయి. మల్కాజ్‌గిరి, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలను మూసీనది కవర్ చేస్తోంది ఒకపుడు మంచినీటి ని అందించిన మూసీనది దశాబ్దాల క్రితమే మురికి కూపంగా మారిపోయింది. ఈమధ్యనే దక్షిణ కొరియా, సియోల్‌లో పర్యటించిన రేవంత్ అక్కడ చంగ్ యే చున్ నది సుందీకరణను ప్రత్యక్షంగా చూశారు. చంగ్ యే చున్ నది కూడా ఒకపుడు సియోల్ ప్రజలకు మంచినీటిని అందించి తర్వాత ఆక్రమణలకు గురై ఆ తర్వాత మురికికూపంగా మారిపోయింది. 2003లో చంగ్ యే చున్ నది సుందరీకరణ ప్రాజెక్టును

మిగతా 2వ పేజీలో...

## ఇప్పుడు కాదు!

- తెలంగాణ కేబినెట్ విస్తరణపై సీఎం ప్రకటన
- మహారాష్ట్ర ఎన్నికల అనంతరమే విస్తరణ
- ఈ విషయం ముందే చెప్పిన 'నీలగిరివార్త'

2లో





# ధృతరాష్ట్రుడి పాత్రలో ప్రభుత్వ వ్యవస్థలు..

'నీలగిరివార్త' వరుస కథనాలు..

## బెటాలియన్ పోలీసుల ఆత్మగౌరవ పోరాటం..



### ఎపిసోడ్-1

**నీలగిరివార్త - ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్ :** ఒకే పోలీస్– ఒకే రాష్ట్రం నినాదంతో బెటలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న నిరసన ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా మారింది, అది తిరిగి ఏ క్షణంలోనైన అగ్నిపర్వతంల మారడానికి అవకాశాలు లేకపోలేదు. సోమవారం రాత్రి వరకు కానిస్టేబుళ్లు కోవత్తులతో చేసిన నిరసన ప్రదర్శనే కాదు అంతకుముందు కూడా జరిగిన కొమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం ఇలా ఎక్కడికక్కడ రాష్ట్రంలో వివిధ చోట్ల జరిగిన నిరసనలు శాంతియుతంగా జరిగాయి. టీజీఎస్పీ పోలీస్ కుటుంబాలు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది అంటే ప్రభుత్వం ఆలోచన పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది. మొట్టమొదట ఆడబిడ్డలు తమ చంటి పిల్లలతో కానిస్టేబుళ్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కన్నీరు పెడుతూ ఆవేదనను వెళ్లగక్కారు. అది ఆవేదన మాత్రమే కాదు ఆమె భద్రత సమస్య, ఆమె బ్రతుకు సమస్య చివరకు ఆత్మగౌరవ సమస్య. ఉద్యోగం పేరుతో వెట్టిచాకిరికి గురి చేయడం తగదని తమిళనాడు, కర్ణాటక మాదిరిగా ఒకే పోలీస్, ఒకే రాష్ట్రం అంటూ నినాదం చేయడంతో నిర్బంధం, అరెస్టులు, కేసుల పరంపర కొనసాగింది. కౌన్సెలింగ్ పేరిట అధికారులు కానిస్టేబుళ్లను ఎందుకు వివాహం చేసుకున్నారని రకరకాలుగా అనవసరమైన మాటలను వాడటంతో ఇక టీజీఎస్పీ కానిస్టేబుళ్లలోని అశాంతి, అసహనం, ఆవేదనలు అగ్రహజ్వాలలుగా మరి వారే స్వయంగా నిరసనలోకి దిగటం జరిగింది. రాష్ట్ర సచివాలయం, డీజీపీ కార్యాలయం ఇలా అనేకచోట్ల టీజీఎస్పీ కానిస్టేబుళ్ల డ్యూటీలు నిర్వహించే చోట మార్పులు జరిగాయి. నిరసనలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మద్దతు ఇచ్చారని 21 మంది టీజీఎస్పీ సిబ్బందికి షాకజ్ నోటీసులు, పది మందిని డిస్మిస్, 39 మందిని సస్పెన్షన్ చేసినట్లు మరి కొందరి పై కేసులు నమోదు చేసినట్లు రాష్ట్ర పోలీస్ డీజీపీ జితేందర్, టీజీఎస్పీ అడిషనల్ డీజీ సంజయ్

మిగతా 2వ పేజీలో...




వివిధ ప్రభుత్వ శాఖలలో అవినీతిపై సంచలనాత్మక కథనాలు మీ 'నీలగిరివార్త'లో

# వన్ ఫింఘర్‌కు ఛలో!



- తిమ్మారెడ్డి ప్రైమరీ పాఠశాలలో బాలికల అవస్థలు
- నీటి సౌకర్యం లేక మూత్రశాలలు నిరుపయోగం
- ఇంకా పెండింగ్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు
- మలమూత్ర విసర్జనకు ఇంటికి వెళ్లవలసిందేనా ?
- బాలికల ఆరోగ్యానికి పొంచి ఉన్న ప్రమాదం
- విద్యార్థులకు తాగునీటికి తప్పని తిప్పలు



**నీలగిరివార్త - వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మలమూత్ర విసర్జనకు, బహిర్భూమికి తిమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఇంటికి వెళ్లవలసింది నా...? అని తిమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రజలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం నవాబుపేట్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బాత్రూంలో లేక నాన్న అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. మలమూత్ర విసర్జన ఎక్కువసేపు నిలుపుకుంటే విద్యార్థులకు యూరిన్ ఇన్ఫెక్షన్లు వచ్చి అనారోగ్యానికి గురై అవకాశం ఉందన్నారు. విద్యార్థులు మలమూత్రముకు,బహిర్భూమికి వారి ఇంటికి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఏర్పాటుచేసిన త్రాగునీటి ట్యాంక్‌కు నల్లులు బిగించకపోవడం వల్ల మంచినీరు త్రాగేందుకు విద్యార్థులు వారి స్వగృహం నుంచి

మిగతా 2వ పేజీలో...



## చేతికి అందని పతంగి!

- రాష్ట్రమంతా వేరు.. గ్రేటర్‌లో వేరు ఫ్రెండ్లీ పార్టీల మధ్య పొసగట్లేదా?
- ఎవరధికారంలో ఉంటే వారివైపు ఎంఐఎం వాలుతుందన్న అపవాదు
- చేతిలో కైటుందో? కైట్ చేతిలో చెయ్యి ఉందో ?
- అర్థం కాని అయోమయం

గ్రేటర్ హైదరాబాద్‌లో ఓల్డ్‌సిటీ పరిధిని తన సొంతం చేసుకున్న ఎంఐఎం ఎవరు అధికారంలో ఉంటే వారివైపు వాలిపోతుందన్న అపవాదును మోస్తోంది.

2లో



## ఇది మన విజయం!

- సంబరాలు చేసుకుందాం!!
- బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్ పిలుపు
- విద్యుత్ ఛార్జీల పెంపుపై ఈఆర్సీ విముఖత
- సంబురాలు జరపాలని పార్టీ శ్రేణులకు సూచన
- రాష్ట్రంలో పెద్దఎత్తున ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు లైన్ క్లియర్

2లో

# ఇప్పుడు కాదు!



- తెలంగాణ కేబినెట్ విస్తరణపై సీఎం కీలక ప్రకటన
- మహారాష్ట్ర ఎన్నికల అనంతరమే మంత్రివర్గ విస్తరణ
- ఈ విషయం ముందే చెప్పిన 'నీలగిరివార్త'
- నాకు ఏఐసీసీతో ఎలాంటి విరోధం లేదు
- రాజకీయాల్లో నా శైలి వేరు.. కేటీఆర్ శైలి వేరు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణపై కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కేబినెట్ విస్తరణ జరుగుతుందని స్పష్టం చేశారు. నాకు ఏఐసీసీతో ఎలాంటి విరోధం లేదు. కాంగ్రెస్ లో గందరగోళం సృష్టించడానికి కొన్ని అసత్యాలు ప్రచారం జరుగుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో ఏఐసీసీ అంటే తానే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టుతున్న మంచి పనులకు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరుతూ జన్వాడ ఫామ్‌హౌజ్ గురించి ఉన్న కట్టుకథల ను వ్యంగ్యంగా విమర్శించారు. జన్వాడ ఫామ్‌హౌజ్ లో సారాబుడ్లు బయటకు వచ్చినట్లుగా ఉన్నాయట అని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీపావళి సందర్భంగా కేటీఆర్ విదేశీ మద్యం ఉపయోగించి పండుగ జరుపుకుంటున్నారా? అని ప్రశ్నించారు.

**రాజకీయాల్లో నా శైలి వేరు. కేటీఆర్ శైలి వేరు**
రాజకీయాల్లో నా శైలి వేరు. కేటీఆర్ శైలి వేరే, అని వెల్లడించారు. తెలుగు రాజకీయాల్లో కేసీఆర్ పని పూర్తిగా ఐపోయిందని ఆయన ఆరోపించారు మూసీని అభివృద్ధి చేయడంకోసం చొరవ తీసుకుంటాం, అవసరమైతే అక్కడ పాదయాత్ర కూడా చేస్తా అని చెప్పారు. అక్రమ ధనంతో బీఆర్ఎస్ సోషల్ మీడియా ను కొనుగోలు చేస్తున్నదని,అందువల్ల ప్రభుత్వంపై అసత్యాలను ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. హైడ్రా మాధ్యమంలోకి రావడం వల్ల రియల్ ఎస్టేట్ రంగంలో అనేక సమస్యలు వచ్చాయి, అని చెప్పారు.దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఒక పెనుమార్పు జరిగి దెబ్బతిన్న మాట వాస్తవమే అన్నారు.

# బెటాలియన్ పోలీసుల ఆత్మగౌరవ పోరాటం..



**మొదటిపేజీ తరువాయి..**
కుమార్ జైన్ లు ప్రకటన చేశారు. కానిస్టేబుళ్లు నిరసనల వెనుక ప్రభుత్వ వెతిరేక శక్తులు ఉన్నాయి అని ఉన్నత స్థాయి అధికారులు అనడం అనేక అనుమానాలకు తావిస్తోంది. నిన్నటి దాకా యూనివర్సిటీలు, మరికొన్ని ప్రాంతాల వరకు మాత్రమే పరిమితం అయిన వ్యతిరేక శక్తుల ప్రాబల్యం ఇప్పుడు స్వయంగా పోలీస్ నిరసనల వెనుక ఉందని అనడం చూస్తే రాష్ట్ర భవిష్యత్తు ఏమిటో అన్న సందేహం ప్రజల్లో ఆసక్తికరమైన చర్చగా మారింది. అంతేకాకుండా ప్రభుత్వ వెతిరేక శక్తుల చూపు మూసి బాధితులు, నిరుపేదలు, నిరుద్యోగుల వైపు ఉండివుంటే ఇక ప్రభుత్వం పరిస్థితి?



# మన దగ్గరే స్టంట్లు!

- తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గుడ్‌న్యూస్
- రాష్ట్రంలో హార్ట్ స్టంట్ తయారీ పరిశ్రమ
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ
- పెద్దలకు రూ.5లక్షల ఆరోగ్య బీమా షురూ!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
సంగారెడ్డి జిల్లా సుల్తాన్ పూర్ మెడికల్ డివైజ్ పార్క్ లో హార్ట్ స్టంట్లు తయారు చేసే పరిశ్రమను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ధన్వంతరిజయంతి, 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో హార్ట్ స్టంట్ల తయారీ పరిశ్రమ.ను ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు,హార్ట్ స్టంట్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. మెడికల్ డివైజ్ పార్కుకు మరిన్ని పరిశ్రమలు రావాలని, మెడికల్ డివైజ్ ఎక్విప్‌మెంట్ లో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు.

పెద్దలకు రూ.5 లక్షల ఆరోగ్యబీమా!
దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పై బడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య పరికరాలు, బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి చేసే కంపెనీలకు సహాయం అందించేందుకు కేంద్రప్రభుత్వం ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకం(పీఎల్ఐ)ను అమలు చేస్తోంది. ఈ స్కీం కింద ఐదు ప్రాజెక్టులకు ప్రధాని మోడీ పచ్చజెండా ఊపారు. దేశంలోని గర్భిణులు,16 ఏళ్లలోపు బాలలకు 12 వ్యాక్సిన్లను అందించే సమాచారాన్ని ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేసే ప్రత్యేక యూ-విన్ పోర్టల్‌ను మోడీ ప్రారంభించారు.

# చేతికి అందని పతంగి!

- రాష్ట్రమంతా వేరు.. గ్రేటర్‌లో వేరు ఫ్రెండ్లీ పార్టీల మధ్య పొసగట్లేదా?
- ఎవరధికారంలో ఉంటే వారివైపు ఎంఐఎం వాలుతుందన్న అపవాదు
- చేతిలో కైటుందో? కైట్ చేతిలో చెయ్యి ఉందో ? అర్థం కాని అయోమయం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
గ్రేటర్ హైదరాబాద్‌లో ఓల్డ్‌సిటీ పరిధిని తన సొంతం చేసుకున్న ఎంఐఎం ఎవరు అధికారంలో ఉంటే వారివైపు వాలిపోతుందన్న అపవాదును మోస్తోంది. ఆకాశంలో ఎగురుతున్న గాలిపటానికి భూమ్మీదున్న చేయికి సంబంధం ఏంటంటే ఏం చెబుతాం. అట్లాగే ఉంటుంది కాంగ్రెస్,మజ్లిస్‌ల దోస్తానా చేతిలో కైటుందో? కైట్ చెప్పినట్టు చేయి ఆడుతుందో? ఎవరికీ అర్థం కాదు. అలాంటి స్నేహంలో అక్కడ మాత్రం రెండు పార్టీల మధ్య బడబాగ్నిలా రగులుతోందట. ఆఖరికి నేతలు ఒకరిమీదకు ఒకరు దూసుకెళ్లేదాకా వెళ్లిందట జగడం. ఇంతకీ అదెక్కడో? గ్రేటర్ హైదరాబాద్‌లో ఓల్డ్‌సిటీ పరిధిని తన సొంతం చేసుకున్న ఎంఐఎం ఎవరు అధికారంలో ఉంటే వారివైపు వాలిపోతుందన్న అపవాదును మోస్తోంది. అందుకు అనుగుణంగానే రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు కనిపిస్తున్న నేపథ్యం. ఎంఐఎంను ఫ్రెండ్లీ పార్టీగా చెబుతోంది కాంగ్రెస్. అయితే, నాంపల్లిలో మాత్రం ఈ ఫ్రెండ్లీ పార్టీ మధ్య అస్సలు పొసగట్లేదు. స్థానిక ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ మధ్య పచ్చగడ్డి



వేస్తే భగ్గుమంటోంది. చాలా రాజకీయ పార్టీల్లో పనిచేసి, చివరకు కాంగ్రెస్‌లో ఫిక్సయిన ఫిరోజ్‌ఖాన్ అక్కడ మొన్నటి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. గతంలో హైదరాబాద్ మేయర్‌గా పనిచేసిన మాజీద్ హుస్సేన్ మరోసారి నాంపల్లిలో ఎంఐఎం జెండా ఎగరేశారు. అప్పట్నుంచీ ఇద్దరు నేతలు ఉప్పునిప్పులా వ్యవహరిస్తున్నారు. ఇద్దరి మధ్య తగాదాలు.. గ్రేటర్‌లోనే కాదు, రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి.అంశం ఏదైనా సరే బస్తీమే సవాల్ అంటూ కొట్టుకోడానికి ఎగబడిపోతున్నారు మాజీద్,ఫిరోజ్. రాజకీయంగా ఎదిగే ప్రయత్నం ఒకరిదైతే సాధించిన గెలుపును సుస్థితం చేసుకోవాలన్న ప్రయత్నం ఇంకొకరిది. దీంతో, అక్కడ పొలిటికల్ పరిస్థితులుశాంతిభద్రతల కు విఘాతంగా మారి, పోలీసులకు తలనొప్పిగా మారాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఇది మన విజయం!



- సంబరాలు చేసుకుందాం!!
- బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్ పిలుపు
- విద్యుత్ ఛార్జీల పెంపుపై ఈఆర్సీ విముఖత
- సంబురాలు జరపాలని పార్టీ శ్రేణులకు సూచన
- రాష్ట్రంలో పెద్దఎత్తున ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు లైన్ క్లియర్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించినందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు జరపాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. రాష్ట్ర ప్రజలపై రూ. 18,500 కోట్ల భారం పడకుండా ఆపినందుకు ఈ సంబురాలు విజయంగా భావించాలని తెలిపారు. గత పదినెలల కాలంలో విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ప్రధాన ప్రతిపక్షంగా చేసిన పోరాటం గురించి వివరించారు. పబ్లిక్ హియరింగ్‌లో ప్రజల వాదనలు ఈఆర్సీ గుర్తించి, ప్రతిపాదనను తిరస్కరించిందని ఆయన తెలిపారు. ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగారావు, సభ్యులు మనోహర్ రాజు, కృష్ణయ్యకు తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. విద్యుత్‌చార్జీలపెంపుపైనిర్వహించిన బహిరంగ విచారణలు రాష్ట్ర ప్రజల విజయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు జిల్లా కేంద్రాలు, నియోజకవర్గాల్లో సంబరాలు జరిపాలని పిలుపునిచ్చారు. ఈ విజయం ప్రజల ప్రయోజనాల కోసం నిత్యం పనిచేసేందుకు ఒక ప్రోత్సాహం అని కూడా పేర్కొన్నారు. కరెంట్ ఛార్జీలను పెంచాలన్న డిస్కంల ప్రతిపాదనలకు నో చెప్పింది కరెంటు ఛార్జీల పెంపు ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో రూ.1200 కోట్ల ఆదాయాన్ని పెంచుకుంటామని డిస్కంలు ప్రతిపాదించగా రాష్ట్ర సర్కారు నో చెప్పింది. అందులో రూ.1170 కోట్లు తామే భరిస్తామని తెలిపింది. ఇంటి కనెక్షన్ల (ఎల్‌టీ-1ఎ)లో ఒక నెలలో ఒక్క యూనిట్ కూడా వాడుకోకపోయినా, కనీస ఛార్జీ కింద వసూలు చేస్తున్న రూ.30ని రద్దు చేస్తున్నట్లు సర్కారు వెల్లడించింది. సామాన్య గృహ వినియోగదారులు ప్రతినెలా వాడే విద్యుత్ 300 యూనిట్లు దాటితే ఫిక్స్‌డ్ ఛార్జీని ప్రస్తుతమున్న రూ.10 నుంచి 50కి పెంచాలనే ప్రపోజల్‌కు కూడా రాష్ట్ర సర్కారు నో చెప్పింది. అయితే ప్రతినెలా 800 యూనిట్లకు పైగా కరెంటును వినియోగించే గృహ వినియోగదారులకు సంబంధించిన నెలవారీ ఫిక్స్‌డ్ ఛార్జీని రూ.10 నుంచి 50కి పెంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రతిరోజూ రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు కరెంటు ను వినియోగించుకునే పరిశ్రమల వారికి ఆఫ్ పీక్ లోడు కేటగిరీ కింద యూనిట్‌కు ప్రస్తుతం రూపాయి ఛార్జీని తగ్గిస్తున్నారు. నవంబరు నుంచి వారికి ప్రతీ యూనిట్‌కు రూపాయిన్నర మేర తగ్గించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అధునాతన యంత్రాలను వాడుకునే చేనేత, కాటేజ్ పరిశ్రమలకు కరెంటు ఛార్జీల భారాన్ని తగ్గించేందుకుగానూ కరెంటు కనెక్షన్ కనీస లోడు సామర్థ్యాన్ని 10 నుంచి 25 హెచ్‌పీకి పెంచారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ ఛార్జింగ్ స్టేషన్లకు నెలవారీ ఫిక్స్‌డ్ ఛార్జీ కింద ప్రస్తుతం కిలోవాట్‌కు రూ.50 వసూలు చేస్తుండగా, దాన్ని రద్దు చేస్తూ తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలో పెద్దఎత్తున ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది.

## ఏం జరిగినా ఆశ్చర్యపోవద్దు!

**కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**
గత రెండు రోజులుగా జరుగుతుంది కేవలం ఆరంభమేనని, వచ్చే.రోజుల్లో మరిన్నికష్టాలుఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులను ఉద్దేశిస్తూ బీఆర్ఎస్ ఛీఫ్ కేటీఆర్ ట్వీట్ చేశారు. త్వరలో మనపై కేసులు పెట్టడం, తప్పుడు ప్రచారం చేయడం చూస్తాం. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ పెయిడ్ సోషల్ మీడియా ట్రోల్స్ మనల్ని టార్గెట్ చేస్తాయి. ఏం జరిగినా ఆశ్చర్యపోవద్దు. వాటిని మీ దృష్టి మరల్చనివ్వవద్దు అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# చిటికెడు పౌడికి చీకటి వ్యాపారం!

- డ్రగ్స్‌కు అలవాటుపడి చివరకు అమ్మకాలకు దిగుతున్న యువత
- సుష్మ థియేటర్ దగ్గర ఓ బీటెక్ విద్యార్థి డ్రగ్స్ విక్రయం
- డ్రగ్స్ కొనుక్కునే డబ్బులు లేక అమ్మకాలకు దిగాడట!
- మొదటగా యువతను టార్గెట్ చేస్తున్న డ్రగ్స్ సప్లయర్లు
- అలవాటుగా మారి కన్స్యూమర్లుగా మరుతున్న యువత

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
అతనొక బీటెక్ విద్యార్థి. సాఫ్ట్‌వేర్ స్కిల్స్ నేర్చుకోవడానికి హైదరాబాద్ నగరానికి వచ్చాడు. ఇక్కడ జేఎన్టీయూలో జాయిన్ అయ్యాడు. చదువుతోపాటు డ్రగ్స్, గంజాయ్‌కి అలవాటు పడ్డాడు. అంతే వాటిని కొనుక్కోవడానికి డబ్బులు లేకపోవడంతో ఏకంగా డ్రగ్స్ అమ్మకాలకే దిగాడు. ఈ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్న సమయం లో పోలీసులకు చిక్కాడు. దీంతో బీటెక్ విద్యార్థిని అరెస్టు చేసిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసులు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి అనే అంశాలపై విచారిస్తున్నారు.



ఈ మధ్యకాలంలో మాదకద్రవ్యాలను అమ్ముతూ పట్టుబడుతున్న వారిలో ఎక్కువగా యువతే ఉంటున్నారు. మొదటగా యువతను టార్గెట్ చేసినటువంటి సప్లయర్లు వారికి డ్రగ్స్, గంజాయ్ అలవాటుగా మార్చుతున్నారు. ఆ తర్వాత ఇవి అలవాటుగా మారిన తర్వాత కన్స్యూమర్లుగా ఉన్నటువంటి యూత్ ను సప్లయర్లుగా మార్చుకుంటున్నారు. ఈ మధ్య పట్టుబడిన కేసులు అన్నిట్లోనూ సప్లయర్లుగా ఇంజనీరింగ్, ఇతర ఉన్నత చదువులు చదివినటువంటి విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారు. వారంతా గతంలో గంజాయికి, డ్రగ్స్ కి బానిసలుగా ఉన్నటువంటి వారే!

తాజాగా వనస్థలిపురం ఎస్వీఆర్ గార్డెన్ క్రాంతి హిల్స్ కాలనీ సుష్మా థియేటర్ సమీపంలో డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారంతో ఎక్సైజ్ ఎస్టిఎఫ్ఏ టీం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా అనుమానస్పదం గా కనిపిస్తున్న ఓ విద్యార్థిని పట్టుకున్నారు.ఆ తర్వాతపోలీసులు తనిఖీలు నిర్వహించగా అతని వద్ద ఏడు గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ లభించాయి. డ్రగ్స్ తో పాటు అతని వద్ద ఉన్నటువంటి బైక్, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. నెల్లూరుకి చెందిన కట్టమంచి జాన్ ఒక గ్రాము 2500 ఎండిఎంఏ ను తీసుకువచ్చి 5000 రూపాయలకు అమ్మకాలు జరుపుతున్నాడని పోలీసులు తెలిపారు. అయితే, అసలు అతనికి ఈ ఎండిఎంఏ డ్రగ్ ఎక్కడి నుంచి వచ్చింది.. అనే దారి మీద పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. జాన్ నెల్లూరులో బీటెక్ చేశాడు సాఫ్ట్‌వేర్ స్కిల్స్ నేర్చుకోవడానికి హైదరాబాదుకు వచ్చి జేఎన్టీయూలో చేరాడు. చదువుతోపాటు డ్రగ్స్‌కి బానిసై వాటి కొనుగోలుకు డబ్బులు లేకపోవడం తో ఈ విధంగా డ్రగ్స్ అమ్మకాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కాడం కలకలం రేపింది. అయితే, జాన్ తరహాలోనే మరికొందరు ఉన్నారని పేర్కొంటున్నారు పోలీసులు.

# వన్ ఫింఘర్‌కు ఛలో!

**మొదటిపేజీ తరువాయి..**
తీసుకొని రావడం జరుగుతుందన్నారు. ఉన్న బాత్రూములు కూడా మంచినీటి సరఫరా లేక నాన్న అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన నీటి ట్యాంక్ ను బిగించకుండా ప్రాథమిక పాఠశాలలో ఓ గదిలో ఉంచడం ఎంతవరకు సమంజసం అన్నరు. నీటి సౌకర్యం లేక విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా నాన్న అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వైపు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను, ఉన్నత పాఠశాలలను అభివృద్ధి దశలో నడిపించాలని ప్రయాస పడుతుంటే స్థానిక అధికారుల పర్యవేక్షణ లేక పూర్తిస్థాయిలో పనులు పూర్తి కావడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తిమ్మారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు నీటి ద్వారా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు.



# నవంబర్ 1, మూసీ నది ముహూర్తం!

**మొదటిపేజీ తరువాయి..**
మొదలుపెట్టి రెండేళ్ళలోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన వైనాన్ని తెలుసుకున్న రేవంత్ మూసీనదిని కూడా అదే పద్ధతిలో పునరుజ్జీవన చేయాలని కంకణం కట్టుకున్నారు. అప్పటి నుండి మూసీనది పునరుజ్జీవనం ప్రాజెక్టు ఏర్పాటుపై రేవంత్ చాలా గట్టిగా డిసైడ్ అయ్యారు. ఎప్పుడైతే రేవంత్ ఈ ప్రాజెక్టును ప్రకటించారో అప్పటి నుండి బీఆర్ఎస్, బీజేపీనేతలు అవినీతి ఆరోపణలు, విమర్శలతో రెచ్చిపోతున్నారు. ఇదేసమయంలో నదికి రెండువైపులా ఉన్న 15 వేల నిర్మాణాలు, ఆక్రమణలను తొలగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని నివాసితులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న పరిస్థితి కొనసాగుతోంది. నదికి రెండువైపులా తొలగించాల్సిన నిర్మాణాలకుమున్సిపల్ అధికారులు ఎర్రటి ఇంకుతో ఆర్ బీ(రివర్ బెడ్) అనే మార్కు వేశారు. దాంతో తమ ఇళ్ళను ప్రభుత్వం కూల్చేయనున్నట్లు నిర్వాసితులు గోల మొదలుపెట్టేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం సుమారు 200 ఇళ్ళను కూల్చేసింది. ఇందులో నివసించిన వారికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు కేటాయించటంతో పాటు తక్షణ ఖర్చులకు రు. 25 వేలు చెల్లించింది.అంతే కాకుండా ఖాళీచేసిన ఇళ్ళలోని మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు తలా రు. 2 లక్షలు స్వయం సహాయక బృందాల పరిధి పేరుతో చెక్కులను కూడా పంపిణీ చేసింది. అయితే ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తు సుమారు 100 ఇళ్ళ యజమానులు కోర్టులో కేసులు వేసి స్టేలు తెచ్చుకున్నారు. కోర్టు స్టే ఇచ్చింది కాబట్టి ఆ వంద ఇళ్ళను ప్రభుత్వం కూల్చుతుందా? లేదా? అన్నది సస్పెన్సుగా మారింది. వేలాది నివాసితులను అక్కడి నుండి ఖాళీచేసేట్లుగా మున్సిపల్ ంహైడ్రా ఉన్నతాధికారులు ఇళ్ళ యజమానులతో చర్చలు జరుపుతున్నారు. ఆ చర్చలు ఎంతవరకు సానుకూలమయ్యాయో తెలీదు. ఇంతలోనే మూసీనది పునరుజ్జీవన ప్రాజెక్టుకు నవంబర్ 1వ తేదీ శంకుస్థాపన చేయబోతున్నట్లు ముహూర్తం కూడా ప్రకటించారు. ఒకసారి శంకుస్థాపన జరిగి పనులు మొదలైతే నిలపటం అన్నది ప్రభుత్వానికి ప్రిస్టేజిగా మారిపోతుంది. అలాగని నిరసనలు, ఆందోళనల మధ్య ప్రాజెక్టు పనులను టేకప్ చేయటం ఏ ప్రభుత్వానికీ మంచిదికాదు. మరి నివాసితులను ఖాళీచేయించే విషయంలో రేవంత్ ప్రభుత్వం ఏమి చేస్తుందో చూడాలి.

NEELAGIRI VARTHA TELUGU DAILY

neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త





## ప్రాజెక్టును పూర్తిచేయాలని బిజెపి నాయకులు కోరుతూ వినతిపత్రం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 29.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, కొత్తూరు గ్రామం వద్దఉన్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సందర్శించడానికిపెద్ద దోర్నాలకు విచ్చేసిన, రాష్ట్ర మంత్రివర్యులు నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మలగడ్డ. రామనాయుడు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దోలా. బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు ఎంపీ మాగుంట. శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక.దినకర్ లను మర్యాదపూర్వకముగా కలిసి ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి నాగేశ్వరరావు, దోర్నాల మండల బిజెపిఅధ్యక్షుడు, సూరవరం. గండి వీరారెడ్డి, పెద్దారవీడు మండల బిజెపి అధ్యక్షుడు బి. కోటిరెడ్డి,ఎర్రగొండపాలెం మండల బిజెపి అధ్యక్షుడు మాదాల సూర్యనారాయణ, రాష్ట్ర మైనార్టీ మోర్చ. కార్యవర్గ సభ్యులు కాసిం పీరా, డి. రమేష్, బి.వివేక్,( నాని). పూల మాలలతో, శాల్వలతో, భుక్కేలతోఘనంగా సన్మానించారు. అనంతరము మంత్రివర్యుల దృష్టికి వెలుగొండ ప్రాజెక్టును తొలితగతిగాపూర్తి చేసినట్లయితే,పెద్ద దోర్నాల, పెద్దారవీరు,ఎర్రగొండపాలెం,పుల్లల చెరువు, తదితర మండలాలకు తాగునీరు, వ్యవసాయనీరు పుష్కలంగా ఉంటుందని ఎడారి ప్రాంతమంతా సస్యశ్యామలంగా మారుతుంది. ఈ ప్రాంత ప్రజలు వలస వెళ్లకుండా నివారించుకోవచ్చని. బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎంతో మంది ఎదురుచూస్తున్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేయాలని బిజెపి నాయకులు కోరుతూ వినత పత్రాన్ని అందజేశారు.

## వచ్చే సీజన్ నాటికి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశం - రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి. నిమ్మల.రామానాయుడు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 29.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, కొత్తూరు గ్రామం వద్ద ఉన్న పులసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును,వచ్చే సీజన్ నాటికి పూర్తి చేస్తాం అని రెండవ దశలో పూర్తిచేయాలని, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, సూచించారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల. రామానాయుడు తెలిపారు. ఫేస్, 1 లో హెడ్ వర్క్ రెండు టన్నుల్స్, పిడల్ ఛానల్, రిజర్వాయర్, రెగ్యులేటర్, వంటి నిలిచిపోయిన పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నాటికి 1-19 లక్షల ఎకరాలకు నీరు అందించాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశమన్నారు. ప్రాజెక్టు పరిశీలనలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోల బాల వీరాంజనేయ స్వామి, కార్పొరేషన్ చైర్మన్ లు,జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సా రియా. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు, అధికారులుమండల టిడిపికి అధ్యక్షులు ఏరువ. మల్లికార్జున్ రెడ్డి., టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి బట్టు.సుధాకర్ రెడ్డి, బొచ్చు వీరారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టేపాటి లక్ష్మి స్కూటర్ పై జిల్లా కలెక్టర్ త మిమ్ అన్సారియా



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 29.

పెద్ద దోర్నాల మండలం కొత్తూరు గ్రామం వద్ద గల పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు వద్ద ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించేందుకు వచ్చిన ప్రకాశం జిల్లా కలెక్టర్ త మిమ్ అన్సా రియా, దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి స్కూటీ పై ప్రయాణించారు. డాక్టర్ లక్ష్మి. స్కూటీ నడుపుతుండగా అదే స్కూటీపై జిల్లా కలెక్టర్ త మి మ్ అన్సా రియా. కూర్చొని ప్రయాణించింది. వెలుగొండ ప్రాజెక్టు వద్ద నిర్మాణ పనులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్, దర్శి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి ఇరువురి స్కూటీ ప్రయాణము వెలుగొండ ప్రాజెక్టు వద్ద ఆసక్తికర సన్నివేశం.

## వెలుగొండ ప్రారంభోత్సవం అంటూ మోసం చేశారు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 29.



ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, కొత్తూరు గ్రామం వద్దఉన్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు రెండు స్వరంగాలను మంగళవారం పరిశీలించిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల. రామానాయుడు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన మంత్రులు., డాక్టర్,డోల. బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి. రవికుమార్, ఒంగోలు ఎంపీ. మా గుంట. శ్రీనివాస్ రెడ్డి. జిల్లా కలెక్టర్ తమ్మిం. అన్సారియా,మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, మార్కాపురం, ఎస్ ఎన్ పాడు, కనిగిరి, గిద్దలూరు, కందుకూరు, శాసనసభ్యులు, దామచర్ల జనార్దన్ రావు, కందుల నారాయణరెడ్డి, బి. ఎన్. విజయకుమార్, డాక్టర్ ముక్కు. ఉగ్ర నరసింహారెడ్డి , ముత్తుమల్ల అశోక్ రెడ్డి,ఇంటూరు. నాగేశ్వరరావు, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యం. పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్. డాక్టర్ నూకసాని బాలాజీ, 20 సూత్రాలఅమలు కమిటీ చైర్మన్లంక దినాకర్,దర్శి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జిలు డాక్టర్ లక్ష్మి,గూడూరి. ఎ రిక్షన్ బాబు,పాల్గొన్నారు. మంత్రుల వెంట సీఈశ్యాం ప్రసాద్, ఎస్సీ అబ్బు తాళిం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా జీవ నాడేనా వెలుగొండ ప్రాజెక్టును ప్రాధాన్యత క్రమములో త్వరలో పూర్తిచేసి, ప్రకాశం జిల్లా ప్రజలకు సాగునీరు, త్రా గు నీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన 4-5 లక్షల ఎకరాలకు సాగునీరు,25 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందుతుందన్నారు.1914-19 లో గత టిడిపి పాలనలో వెలుగొండ ప్రాజెక్టుకు 1373కోట్లు కేటాయించి, 1319 కోట్లు అనగా96 ఖర్చు చేశామన్నారు.గత ఐదేళ్ల జగన్ పాలనలో 3518కోట్లు బడ్జెట్ కేటాయించింది. కేవలం170 కోట్లు(0'04 శాతం)మాత్రమే ఖర్చు పెట్టారు అన్నారు.జగనన్న పాలన వెలుగొండ ప్రాజెక్టుకు శాపం గా మారిందన్నారు. టన్నల్, పీడల్ కెనాల్ , రిజర్వాయర్ పనులు, నిర్వాసితులకు 880 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండానే, ఎన్నికల ముందు, వెలుగొండ జాతికి అంకితం అనడం, జగన్ మార్క్ మోసం, దగా కాదా?

రెండవ టన్నల్లో నవ్విన రెండు లక్షలు క్యూబిక్ మీటర్ల మట్టిని, మొదటి టన్నల్ చివరి భాగాన పోశారు.ఈ మట్టిని తొలగించకుండా, నీరు వదలడం సాధ్యమవుతుందా?

రెండవ టన్న్ ల్ 12 వ కిలోమీటర్ల దగ్గర మూడు సంవత్సరాల క్రితమే , టన్నల్ బోరింగ్ మిషన్ పాడైపోయి ఉంటే దానిని ఎందుకు బయటకు తీయలేకపోయారు అన్నారు. టీబిఎం మిషన్ బయటకు తీయకుండా నీళ్లు ఇవ్వడం సాధ్యమేనా? అని అన్నారు. రెండవ టన్నల్ నుండి 11,500 క్యూసెక్కుల నీరు తరలించాల్సి ఉండగా, కనీసం 10 క్యూసెక్కుల నీరు కూడా తీసుకు వెళ్లలేని పరిస్థితి ఉంది అని అన్నారు.53 టీఎంసీల సాధ్యమున్న నల్లమల సాగర్‌లో కనీసం అర, టీఎంసీ నీరు కూడా నిల్వ చేయలేని పరిస్థితి ఉంది అన్నారు. ఏ ప్రాజెక్టుకు వెళ్ళిన జగన్మోహన్ రెడ్డి విధ్వంసమే కనిపిస్తుంది. ఎందుకంటే కడప జిల్లాకు చెందినతమ అనుసురుడికి వెలుగొండ హెడ్ రెగ్యులేటర్ పనులు అప్పగించి.పనులు పూర్తి చేయకుండానే నిధులు తీసుకొని వెళ్ళిపోయారన్నారు.2024 మార్చిలో ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులకు సైతం నోటీసులిచ్చి సభకు రాకుండా అడ్డుకొని పూర్తికాకుండానే, 10 క్యూసెక్కులు కూడా రాని వెలుగొండ ప్రారంభోత్సవం అంటూ మోసం చేశారు. గత ప్రభుత్వము ఒకరంటే ఒకరికైనా పునరావాసం చేశామని చెప్పే ధైర్యం ఉందా?అని అన్నారు.

## ఎమ్మిగనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మౌలిక వసతులు కల్పించాలి

### సీపీఐ ఏంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు సత్యన్న

ఎమ్మిగనూరు నీలగిరి వార్త(29అక్టోబరు)

ఎమ్మిగనూరు పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు ప్రజలకు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే అధికారులు ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. మంగళవారం నాడు స్థానిక పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ప్రజలకు వసతులు కల్పించేందుకు జీవో విడుదల చేసిందని తెలిపారు. కానీ ఎమ్మిగనూరు పట్టణంలోని సబ్ రిజిస్టర్ అధికారి శ్రీనివాస్ ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు పని నిమిత్తం విచ్చేసిన ప్రజలకు కనీసం తాగునీటి సౌకర్యం,కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవని అన్నారు. రిజిస్టర్ కార్యాలయం దగ్గర మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్లపై వరకు తమ వాహనాలను నిలబెట్టుకునేటువంటి




పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దీని ద్వారా మెయిన్ రోడ్డు పై వెళ్లేటువంటి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తెలియజేశారు.తక్షణమే సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆవరణంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని కోరారు. కావున జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఎమ్మిగనూరు పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు ప్రజలకు అవసరమైన త్రాగునీరు, కుర్చీలు మరియు మరికొన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,బాబు, ఏఐకేఎంఎస్ నాయకులు రాజు,అంజి,ఎల్లప్ప,మనోజ్,దినకర్, భాస్కర్,ఖాజా, రాముడు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎన్ పాఠశాలలో మాదకద్రవ్యాల పై అవగాహన

**మాదక ద్రవ్యాల పై పాఠశాలలో విద్యార్థులకు అవగాహన విద్యార్థులతో నాటకం**

**ఎం ఎన్ పాఠశాలలో ప్రతి నెల మంగళవారం చిన్నారులతో అవగాహన స్కిట్**

**నేటి బాలలే రేపటి పౌరులు**

**బావి భారత పౌరులను తీర్చిదిద్దేది పాఠశాలలే**

**మత్తు పదార్థాలకు బానిస కావొద్దు**

**దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉంది**

**తల్లిదండ్రులుశ్రద్ధ వహించాలి**

**సమాజంలోని అందరూ కలిస్తే నే మాదకద్రవ్యాల నిర్మూలన**

**డ్రగ్స్ నివారణపై స్వచ్ఛంద సంస్థలు విద్యాసంస్థలు మేధావులు ముందుకు రావాలి**



దేవరకొండ నీలగిరి వార్త

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎం ఎన్ విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ పోలోజు నరేష్ చారి పేర్కొన్నారు. దేవరకొండ మండలంలోని మైనంపల్లి మెయిన్ రోడ్డు పై ఉన్నటువంటి ఎం ఎన్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించి చిన్నారులతో స్కిట్లను వేయించారు. తద్వారా ఎం ఎన్ విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ పోలోజు నరేష్ చారి మాట్లాడుతూ భావి భారత



పౌరులు అయినటువంటి చిన్నారులు దేశ భవిష్యత్తుకు తోపాటు తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని చక్కటి పౌరులుగా విద్యను అభ్యసించి వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. నేటి పరిస్థితుల్లో సినిమా ఫోన్ లాంటి మాధ్యమాలతో చెడు అలవాట్లకు బానిసవుతున్నారని తల్లిదండ్రులు సైతం విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనించి వారి కదలికలపై అలవాట్లపై అప్రమత్తంగా ఉండి చక్కదిద్దడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. తమ పాఠశాలలో చిన్నారులకు నెలలో మొదటి మంగళవారం ప్రత్యేకంగా మాదక ద్రవ్యాల పై అవగాహన స్కిట్లను ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొక్కై వంగనిది మానై వంగునా అన్న సామెతని ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఆలోచించాలని ఆయన తెలిపారు. పాఠశాల తరగతిగది ద్వారానే మార్పుకు శ్రీకారం చుట్టుతుందని అందుకోసం తల్లిదండ్రులు సమాజంలోని స్వచ్ఛంద సంస్థలు మేధావులు పూర్తి సహకారం అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి. హర్షవర్ధన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్‌కు సన్మానం

### పట్టణ యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 29:
మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా మంగళవారం రోజు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మెంచు నగేష్ ను మెదక్ పట్టణ యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్ ఆయన కార్యాలయంలో కలిసి మెమోంటో,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా భువన్ కుమార్ మాట్లాడుతూ గతంలో మెదక్ ఆర్డీఓగా పనిచేసి అదనపు కలెక్టర్ గా పదోన్నతిపై మెదక్ జిల్లాకు రావటం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. మెదక్ పట్టణంలోని నెలకొన్న పలు సమస్యలను పరిష్కారించాలని ఆయన అదనపు కలెక్టర్ ను కోరారు.ఇందుకు అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు భువన్ కుమార్ తెలిపారు.

# ఘనంగా ఆయుర్వేద వైద్య పితామహుడు ధన్వంతరి జయంతి వేడుకలు



జహీరాబాద్ నీలగిరి వార్త 29:
జహీరాబాద్ పట్టణంలో మంగళవారం ఆయుర్వేద వైద్య పితామహుడు వైద్య నారాయణ ధన్వంతరి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సురేష్ నాయి, జిల్లా కార్యవర్గ సభ్యులు ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సురేష్ నాయి మాట్లాడుతూ...మొదటి ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అనిహొ వ్యాధుల నివారణకు ధన్వంతరి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యరంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. పూర్వ కాలంలో ఆయుర్వేదం ద్వారా వైద్య వృత్తిని కనుగొన్న ఘనత ధన్వంతరిదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సురేష్ నాయి తోపాటు టౌన్ అధ్యక్షులు ప్రభునాయి, ప్రధాన కార్యదర్శి సంగమేష్ నాయి, కోశాధికారి దత్తాత్రేనాయి, అశోక్ జీ, దత్తు, నరసింహులు, సంగమేష్, ఎం శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గం విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం



దేవరకొండ నీలగిరి వార్త

విద్యుత్ అధికారులు మండలాల నుండి గ్రామా పట్టణాల వరకు సరఫరాలో ఆటంకం కల్పించవద్దని రైతులకు విద్యుత్తు సరఫరాలో నాణ్యమైన విద్యుత్తు అందించి మన్ననలు పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ నియోజకవర్గం విద్యుత్తు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంచి లక్ష్యంతో గృహజ్యోతి పథకాన్ని ప్రవేశపెట్టిందని పేదల కోసం ప్రవేశపెట్టేటువంటి పథకాలకు అధికారులుచేయూతనందించి విజయవంతం చేయాలని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు చెడిపోయిన వెంటనే తిరిగి నూతనంగా ఏర్పాటు చేయాలని రైతులకు మోటార్ల వద్ద విద్యుత్తు సరఫరా నిలిపి వేయరాదని సమస్యలను ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు .ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా నూతన ట్రాన్స్ఫార్మర్లకు నిధులు మంజూరు అవుతున్నట్లు గ్రామాలలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న విద్యుత్ అవసరాలను గుర్తించి ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి .ఈ. విద్య సాగర్, ఏ డి ఈ సైదులు, సాగర్ రెడ్డి, చింతపల్లి ఏ ఈ మురళి , కృష్ణ,దేవరకొండ ఏ ఈ రాజేష్, పిప పల్లి ఏ ఈ కావ్య, చందంపేట ఏ ఈ వినోద్, నేరుడుగొమ్ము ఏ. ఈ సాయి ప్రకాష్, మల్లేపల్లి ఏఈ దేవోజీ, డిండి ఏ ఈఅస్లం పాల్గొన్నారు.

# కార్యదర్శిగా ఎన్నికైన గుంటి లక్ష్మణ్



మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివ కుమార్
గుంటి లక్ష్మణ్, సిపిఎం పార్టీ మల్కాజిగిరి మండల కమిటీ కార్యదర్శిగ ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు.

# రెవెన్యూ అధికారుల సమక్షంలో పౌర హక్కుల దినం జరపాలి

- ప్రతి నెల 30న పౌర హక్కుల దినం జరపాలి
- తెలంగాణ అంబేద్కర్ సంఘం డిమాండ్
- ఎల్కతుర్తి మండల తహశీల్దార్ గారికి వినతి పత్రం



ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి
ప్రతినెల 30 వ తారీఖున పౌర హక్కుల రోజును జరపాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ గారిని ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మేకల చేరాలు మరియు ఆర్య రాజు ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎస్సీ ఎస్టీలపై అనేక రూపంలో వివక్షతలు కొనసాగుతున్నాయని జరుగుతున్న సమస్య లు పరిష్కారం కోసం రాజ్యాంగం పట్ల పౌరుని యొక్క హక్కుల పట్ల అవగాహన కులాల పేరుతో మతాల పేరుతో విమర్శలు మరియు కులం పేరుతో దాడులు జరుగుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు భారత రాజ్యాంగం 14 వ ఆర్టికల్ ప్రకారం అందరూ సమానులే అన్న ఆలోచన తీసుకురావాలి ప్రతినెల సివిల్ రైట్ రోజును పౌర హక్కుల దినాన్ని రెవెన్యూ అధికారుల సమక్షంలో జరగకపోవడం గ్రామాలలో ఉన్న ప్రజలందరూ సమానమే అనే భావన లేకుండా పోవడం వల్ల ఎక్కువ తక్కువ అనే భేదంతో ఇంకా అనేక రాజకీయ ప్రలోభాలకు గురి అయ్యి ఒకరిపై ఒకరు దాడులు చేసుకుని అవమానపరచుకొనే పరిస్థితులు ఎదురవుతున్నాయి కాబట్టి ఎల్కతుర్తి మండలం లోని ప్రతి గ్రామంలో ప్రతినెల 30వ తారీఖున పౌర హక్కుల దినాన్ని అధికారికంగా అధికారులు జరపాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటికీ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మనిషిని మనిషిగా చూడలేని పరిస్థితిలపై అవగాహన జరపాలని వారు కోరారు.

# బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అందజేసిన సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్



జహీరాబాద్ నీలగిరి వార్త 29:
జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని గడి వీధికు మొహమ్మద్ ముజఫర్ మొహియుద్దీన్ తండి మొహమ్మద్ షాకిర్ మొహియుద్దీన్ అనారోగ్య సమస్య రావడంతో ఆసుపత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం ఒక లక్ష రూపాయలు ఖర్చు వస్తుందని వైద్యులు తెలుపడంతో బాధితుడికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డిని సంప్రదించగా తక్షణమే వారు స్పందించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిల సహకారంతో బాధితుడు మొహమ్మద్ ముజఫర్ మొహియుద్దీన్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 1 లక్ష రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి అందించారు. ఎల్ఓసి అందుకొన్న బాధిత కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ చెరకు అభివృద్ధి కౌన్సిల్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా అదనపు కలెక్టర్‌గా మెంచు నగేష్ బాధ్యతలు స్వీకరణ

### జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి కృషి చేస్తా జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 29:

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్‌గా నియమితులైన మెంచు నగేష్ మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలనలో కలెక్టర్ సూచనలు సలహాలు పాటిస్తూ వివిధ శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు విశేష కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నర్సాపూర్ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన మహిపాల్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు.అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మెంచు నగేష్‌కు జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు సిబ్బంది పూల బొకేలు శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

### రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీలు రూ.18500 కోట్ల భారం పడకుండా ఆపినందుకు విజయ సూచికగా ఈ సంబురాలు
### మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 29:

విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించినందుకు రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా పార్టీ అధ్యక్షురా లు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి ఆదేశానుసారం గా మంగళవారం రోజు మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయు లు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి లు నాయకులతో కలసి మాజీ ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ చిత్రపటానికి పాలా భిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది నెలల కాలంలోనే 18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని అన్నారు. ప్రజలపై విద్యుత్ భారం మోపడాన్ని ప్రధాన ప్రతిపక్షంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం వ్యతిరేకించారని తెలిపారు. అదేవిధంగా పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని దీనిపై ఈఆర్సీపి ఒప్పించగలిగారని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షంగా తమ వాదనలోని సహేతుకత, న్యాయాన్ని ఈఆర్సీ గుర్తించి విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించిం దని అన్నారు.విద్యుత్ పెంపు ప్రతిపాదనలను తిరస్కరించి నందుకు బిఆర్ఎస్ పార్టీ,రాష్ట్ర ప్రజల పక్షాన ఈఆర్సీ చైర్మన్ శ్రీ రంగారావు, సభ్యులకు హృదయపూర్వక ధన్యవా దాలు తెలిపారు.విద్యుత్ చార్జీల పేరిట రూ.18,500 కోట్ల అదనపు భారం ప్రజలపై మోపడాన్ని హైదరాబాద్, నిజామాబాద్,సిరిసిల్లలో నిర్వహించిన మూడు బహిరంగ విచారణలలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించా రని తెలిపారు.ఇది తెలంగాణ ప్రజల విజయం అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ కోకన్వీనర్ లు గడ్డమీద కృష్ణ గౌడ్,కండెల. సాయిలు, మున్సిపల్ కౌన్సిలర్లు ఆకిరెడ్డి.కృష్ణారెడ్డి, భీమరి కిషోర్, సుంకయ్య, మాజీ కౌన్సిలర్లు మాయ. మల్లేశం, సోహెల్, నాయకులు జయరాం రెడ్డి,సాదిక్ అలీ,సంగ.శ్రీకాంత్, అజ్గర్, రాజు,కిరణ్,చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉమామహేశ్వరరావు



జహీరాబాద్ నీలగిరి వార్త 29:
జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా ఉమామహేశ్వరరావు మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కొత్త కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి మెదక్ మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. మణుగూరు మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు జహీరాబాద్ కు బదిలీపై వచ్చారు.

# సమస్యను పరిష్కరించాలని నూతన కమిషనర్‌కు వినతి పత్రంతో స్వాగతం





జహీరాబాద్ నీలగిరి వార్త 29:
మున్సిపల్ కమిషనర్ బదిలీలలో భాగంగా నూతనంగా బదిలీ పై వచ్చిన జహీరాబాద్ మునిసిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు బాధ్యతలు స్వీకరించిన అనంతరం పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ నామరవి కిరణ్ కలిసి సన్మానించి సమీకృత భవన సముదాయ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమీకృతభవనసముదాయదుకాణదారులు ఉన్నారు.

# వ్యక్తి అదృశ్యం



జహీరాబాద్ నీలగిరి వార్త 29:
జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఫయాజ్ నగర్ అల్లీపూర్ కు చెందిన షేక్ ఆజం తండ్రి ముంతాజ్ హుస్సేన్ వయస్సు 32 సంవత్సరాలు ఈ నెల 27వ అక్టోబర్ 2024 ఆదివారం సాయంత్రం అందాజా 11 గంటలకు యాక్టీవ్ మోటార్ సైకిల్(నల్ల రంగు) నంబర్ %ూ 12ఖ% 5248 పై నుండి ఇంటి బయలుదేరి ఇంతవరకు ఇంటికి చేరుకోలేదని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇట్టి వ్యక్తి ఇంటి నుండి బయలుదేరే సమయంలో నల్లటి రంగు నైట్ ప్యాంటు, బ్లూ రంగు టీ షర్టు ధరించి ఉన్నాడని మరియు అతని వెంట 9603616369 నంబర్ గల సెల్ ఫోన్ ఉన్నట్లు తెలిపారు. అతని ఆచూకీ కోసం బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా సమాచారం లభించలేదు. దింతో జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు అతని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇట్టి వ్యక్తి ఎక్కడైనా కనిపించినచో సెల్ నంబర్స్: 8106837506 / 9908647503 / 9121421150 లకు ఫోన్ చేసి తెలుపవలసినది కుటుంబ సభ్యులు కోరారు.

# ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది చేసిన సేవలే గుర్తుంపునిస్తాయి

### పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు రంగారెడ్డి, రామేశ్వరి దంపతులకు డిఇఓ సన్మానం జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాక్రిష్ణ





నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 29:
ఉపాధ్యాయులు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాక్రిష్ణ అన్నారు.పాపన్నపేట్ మండలం కోడపాక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రంగారెడ్డి పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు ఆరోగ్యం అధ్యక్షతన ఏర్పాటైన సభలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించా రు.జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,నీలకంఠం,ఏ ఎస్ ఓ ఎం నవీన్ కుమార్ జిల్లా పీ అర్ టీ యు అధ్యక్షులు సుంకరి కృష్ణ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భం గా జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాక్రిష్ణ మాట్లాడుతూ ఎందరో విద్యార్థుల జీవితాల లో వెలుగులు నింపి వారి బంగారు భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంత గొప్పదని అన్నారు.పదవి విరమణ పొందుతున్న రంగారెడ్డి ఈ పాఠశాలలోనే 20 సంవత్సరా లు అంకిత భావంతో పనిచేయడం,క్రమశిక్షణకు మారుపేరుగా ఆయన సేవలు కొనసాగారుసారు.17 బ్యాచుల విద్యార్థిని, విద్యార్థులు రంగారెడ్డి సేవలను గుర్తించుకుంటారని కొనియాడారు.ఉపాధ్యాయు డు ఎల్లప్పుడూ మార్గదర్శిగా విద్యావేత్తగా ఉంటూ వారి అనుభవాన్ని సేవల రూపంలో విద్యార్థులకు బోధన చేస్తూ వారు ఉన్నత శిఖరాలు అదిరోహించుటలో తోడ్పాటు ను రంగారెడ్డి అందించారని రాధాకిషన్ కొనియాడారు. విద్యార్థుల నిజమైన సామర్థ్యాలను గుర్తించి ఆయా రంగాలలో నిష్ణాతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు పాత్ర మరువలేనిదని అన్నారు.మెదక్ మండల విద్యాధికారి నీలకంఠం మాట్లాడుతూ విద్యార్థుల నమోదు ను పెంచాలని తద్వారా ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రంగారెడ్డి దంపతులకు డిఈఓ సన్మానం. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు రంగారెడ్డి రామేశ్వరి, దంపతులను జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాక్రిష్ణ శాలువాతో సన్మానించి మెమోంటోనూ అందించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు,ప్రజా ప్రతి నిధులు రాములు, బీమప్ప,ప్రవీణ్ కాశీనాథ్, మింగర్తి రాములు, వెం కటరమణ,వెంకట్ రెడ్డి, రమేష్, చంద్ర శేఖర్, శంకర్ రెడ్డి,నవీన్, ప్రసాద్, సాయిలు, కొండల్ రెడ్డి, వివిధ ఉపాధ్యా సంఘాల నేతలు పాల్గొన్నారు.

## డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**





దేవరకొండ నీలగిరి వార్త

రేషన్ డీలర్లు ఎదురుకుంటున్న పలు సమస్యలను స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ దృష్టికి మంగళవారం డీలర్లు తీసుకురాగా వాటిని ప్రత్యక్షంగా పరిశీలన కోసం స్థానిక సివిల్ సప్లై గోదామును సందర్శించారు. గోదాం ఇంచార్జి, డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ ని అడిగి తెలుసుకున్నారు. డీలర్లకు పంపే బియ్యం తూకం వేయకుండా పంపుతున్నారు. షాపులకు పంపించే బియ్యం తూకం తక్కువగా వస్తున్నాయి. బస్తా 50కేజీలు ఉండడం లేదు. అట్టి సమస్య పరిష్కారం కోసం, కొండభీమనపల్లి గోదాము వద్ద పెద్ద కాంట ఉన్నందువలన అక్కడికి మార్చడం వలన ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లారు. సమస్య పరిష్కారం కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి, సమస్య పరిష్కారం చేస్తానని డీలర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కొర్ర శంకర్ నాయక్,నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు లోకసాని నరేందర్, కొండమల్లేపల్లి అధ్యక్షులు మంచుకొండ విజయ్, మరియు డీలర్లు పొట్టపాక మురళి కృష్ణ,చిలివేరు శ్రీనివాసులు, గుర్రం విజయలక్ష్మి,అమృత రెడ్డి, పాండు నాయక్, విష్ణు వర్ధన్ రెడ్డి, గోగికార్ సురేష్, పల్సు శంకరయ్య,శివయ్య, మరియు గోదాం హమాలీలు అంజి, మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్ బిక్ష కాదు మా హక్కు

**78 స్వతంత్ర భారతదేశంలో కూడా పేద విద్యార్థులకు పురుగుల అన్నంతో భోజనం**

**తక్షణమే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ మెస్ ఛార్జీలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ పట్టణంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మోకాలపై అర్ధనగ్న ప్రదర్శన**

**- ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్**



నీలగిరి వార్త /అక్టోబర్ 29 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ పట్టణంలో ఉన్న సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మోకాళ్లపై అర్ధ నగ్న ప్రదర్శన నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్ కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఇప్పటికి విడుదల చేయకపోవడం చాలా బాధాకరమన్నారు నూతన ప్రభుత్వం ఏర్పడితే విద్యారంగం బలోపేతమైతదని ఆశించిన విద్యార్థి లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు స్కాలర్షిప్ ఇవ్వకపోవడం వల్ల పై చదువులకు వెళుతున్న విద్యార్థులకు కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న విద్యాధికారులు పర్యవేక్షణ లోపం వల్ల పై చదువులకు ఆటకం కలుగుతుందన్నారు 78 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేద విద్యార్థులు సంక్షేమ హాస్టల్లో చదువుకుంటూ అరకుర వసతులతో నాణ్యతలేని భోజనాన్ని తీసుకుంటున్నారన్నారు ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది నెలలు బకాయిలో ఉన్న మెస్ ఛార్జీలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు పేద విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ మెస్ చార్జీలు విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలను ఎంపీలను మంత్రుల ఇళ్ల ముట్టడి కార్యక్రమం పూనుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టౌన్ కార్యదర్శి న్యూమన్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ఎస్ఎఫ్ఐ నాయకులు సూర్య వెంకటేష్ సర్దార్ జగన్ జగదీష్ చంద్రబోస్ లెనిన్ మని సంపత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మబ్రాహ్మణ సంఘం సలహాదారులుగా వర్కాల సూర్యనారాయణ

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 29:



తెలంగాణ పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారులుగా చౌటుప్పల్ మున్సిపాలిటీ కొయ్యల గూడెం గ్రామానికి చెందిన శ్రీశైల పద్మశాలి నిత్య అన్న దాన సత్ర అధ్యక్షులు వర్కాల సూర్యనారాయణను మంగళ వారం హైదరాబాదులో ఏర్పాటుచేసిన పద్మ బ్రాహ్మణ కార్యవర్గ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పాండు శాస్త్రి సమక్షంలో రెండవసారి ఆయనను ఎన్నుకున్నారు. అనంతరం వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పద్మ బ్రాహ్మణుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని, సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకున్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, సేవ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా చెప్పారు.

## మహిళా ప్రయాణికులకు శుభవార్త

**హైదరాబాద్ నాగార్జునసాగర్ మాచర్ల డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు బంపర్ బహుమతులు**

**నవంబర్ 1 నుండి ప్రారంభం 15 రోజులకు ఒకసారి డ్రా**

**ముగ్గురు మహిళలకు ఎంపిక చేసి బహుమతులు**

**దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నడుస్తున్న డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేయనున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేవరకొండ డిపో నుంచి హైదరాబాద్- నాగార్జునసాగర్- మాచర్ల రూట్లో నడుస్తున్న డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళలు టికెట్ వెనకాల పేరు,ఫోన్ నెంబర్ రాసి బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ లలో వేయాలని సూచించారు. నవంబర్ 1 నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి ముగ్గురు మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళా ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**జర్నలిస్టులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి**

**ఐ జే యు జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు.**



నీలగిరి వార్త, హుజూర్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు కోరారు.మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని సర్కిల్ కార్యాలయం,పోలీస్ స్టేషన్ ఎదుట హుజూర్ నగర్ నియోజకవర్గ 6టీవీ రిపోర్టర్ సందీప్ పై హత్యాయత్నానికి నిరసనగా జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జర్నలిస్టులపై దాడులు జరిగితే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు. 6టీవీ వెచ్చ సందీప్ పై కత్తులతో హత్యాయత్నం చేసిన వ్యక్తులను,నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అయ్యప్ప స్వామి మాల ధరించిన సందీప్ ను కత్తులతో దాడి చేసి గాయపర్చిన మతతత్వ వ్యక్తులను అరెస్టు చేసే శిక్షించాలని అన్నారు.జర్నలిస్టులపై దాడి చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకోవాలని అన్నారు.అసెంబ్లీ,పార్లమెంటులో జర్నలిస్టుల రక్షణ చట్టంపై తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులపై వేధింపులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం డిఎస్పి శ్రీధర్ రెడ్డి,సిఐ చరమందరాజుకి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు దొంతగాని రాజా రమేష్, బసవోజు శ్రీనివాస చారి,కితరామనాథం, రాంప్రసాద్ గౌడ్,జానీ పాషా,నాగుల్ మీరా, త్రిపురం రమేష్ రెడ్డి,ఆత్కూరి వెంకటేష్,పండ్ల నాగరాజు, దేవరం వెంకటరెడ్డి,కాంపాటి సందీప్,వసుపు జయరాజు, రామయ్య, తండు నరేష్, పందు వెంకన్న,వి6 నరేష్, ఇట్టుమల్ల రామకృష్ణ,నరేందర్, హపెందుర్తి సతీష్, నక్క నరేష్, బండి నాగేశ్వరావు,జట్టి తేజస్, వట్టికూటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**ఏఐటీయుసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ పిలుపు**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

అక్టోబర్ నెల 31 నుండి నవంబర్ నెల 5 వరకు ఏఐటియుసి 105 వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఏఐటియుసి హెచ్ పీ ఎస్ ఎల్ ఆయిల్ టాంకర్స్ యూనియన్ సమావేశంలోని ఏఐటియుసి అనుబంధ సంస్థ హెచ్ పిసి ఎల్ ఆయిల్ ట్యాంకర్ యూనియన్ అధ్యక్షులు బాబా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు. నాడు బ్రిటీష్ సామ్రాజ్యవాదులను తరిమి కొట్టడంలో కార్మికులను ఐక్యం చేయడంలో కీలకపాత్ర వహించిందని స్వతంత్ర అనంతరం కార్మికుల హక్కుల సాధన కోసం అనునిత్యం పోరాడుతున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. అలాంటి ఏఐటియుసి కార్మిక సంఘం 105వ ఆవిర్భావ దినోత్సవాలను వాడవాడిన కార్మికులందరూ జరుపుకోవాలని ఆ పోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన అన్నారు. అక్టోబర్ నెల 31న కామ్రేడ్ ధర్మ బిక్షం భవన్లో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణకి ప్రజా సంఘాలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు సైదులు, రాములు, గణేష్, వెంకన్న , లింగయ్య, నరేష్, ప్రవీణ్, నాగరాజు, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం తైలం మంజుల పదవి విరమణ సభ

**ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి**

**దేవరకొండలో పదవి విరమణ పొందడం తన అదృష్టం**

**మంచి పాఠశాల నుండి దూరమవుతున్న**

**ఉపాధ్యాయుల సహకారం మరువలేనిది**

**పదవి విరమణ ఉద్యోగులకు సహజం**

**ఘనంగా పదవీ విరమణ పొందిన దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం మంజుల**

**ఉపాధ్యాయుడు చెబితే విద్యార్థులు వింటారు**

**అందుకే ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నాను**

**ఘనంగా సన్మానించిన పాఠశాలఉపాధ్యాయ బృందం**

**విద్యార్థులు అతిథులు**



దేవరకొండ నీలగిరి వార్త

ఉపాధ్యాయ వృత్తి చేపట్టడం ద్వారా తనకు ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని తన తల్లిదండ్రులు ప్రోత్సాహం తన అక్కల యొక్క నడవడికను నేర్చుకొని ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగానని దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం (ప్రధానోపాధ్యాయురాలు) తైలం మంజుల సహదేవ్లు అన్నారు. దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిహెచ్ఎంగా పనిచేస్తున్న తైలం మంజుల సహదేవ్ పదవి విరమణ సన్మాన మహోత్సవం మంగళవారం పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల నుంచి వచ్చిన జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎంతో కష్టనష్టాలను కూడా భరిస్తూ మహిళా గా హైదరాబాద్ నుండి రోజు ప్రయాణం చేసి పాఠశాలను ఉన్నత స్థితికి తీసుకొచ్చారని తెలిపారు పదవి విరమణ పొందడంతో కొంత బాధగా ఉన్నప్పటికీ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని పేర్కొన్నారు జిహెచ్ఎం హెడ్ మాస్టర్ మంజులను ఉపాధ్యాయులు ఓ పాఠశాల బృందం అతిథులు ఎంఆర్సి సిబ్బంది విద్యార్థులు సైతం ఘన సన్మానం చేసి షీల్డ్ తో పాటు సన్మాన పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఇన్చార్జి హెడ్మాస్టర్ పి .నరసింహారెడ్డి ఉపాధ్యాయులు పి. శ్రీనివాస్ ఎస్కే సయ్యద్ ,టి. వెంకట్ రెడ్డి ఎస్ .వినోద ,జనార్ధన్ రెడ్డి ,పి సంతోష్, వి. సత్య నారాయణ, ఎం .క్రాంతి ,డి .దామోదర్ ,ఏ . పెర్సిన్ జూనియర్ అసిస్టెంట్ కాజా, అచ్చుమ్మ, రికార్డు అసిస్టెంట్ దుర్గా ,అటెండర్ దేవి, అతిథులుగా విచ్చేసిన నారాయణ సింగ్, మల్లయ్య ,ఆశీర్వాదం ,సాగర్, సిహెచ్ శ్రీనివాస్, గోవర్ధన్, వెంకటేశ్వర్లు ,ఎమ్మార్సీ సిబ్బంది సంపత్ రాజ్, శ్రీను, సహదేవ్, పవన్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## చండూరు రెవెన్యూ డివిజన్ ఆర్డీవోగా శ్రీదేవి



చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 29:

చండూరు రెవెన్యూ డివిజన్ ఆర్డీవోగా శ్రీదేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ నూతనంగా ఏర్పడిన చండూరు రెవిన్యూ డివిజన్ లో పనిచేసిన ఆర్డిఓ సుబ్రమణ్యం మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి రెవెన్యూ డివిజన్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవికి పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన ఆర్డీఓగా రమణారెడ్డి

**దేవరకొండ ఆర్డీవోగా పదవి బాధ్యతలు స్వీకరణ**

**ఆర్డీవో శ్రీరాములు కు వీడుకోలు**

**అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి ఆర్డీవో రమణారెడ్డి**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్డీఓ పనిచేసిన శ్రీరాములు గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా బదిలీ అయ్యారు. దేవరకొండ ఆర్డిఓ గా ఎస్ రమణారెడ్డి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవరకొండ తాసిల్దార్ సంతోష్ కిరణ్ ఆర్డీవో కార్యాలయ అధికారులు ఘన స్వాగతం పలికి శాలువాతోఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గత మూడు సంవత్సరాలుగా పనిచేసిన ఆర్డీవో శ్రీరాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతనంగా విచ్చేసిన ఆర్డీవో ఎస్ రమణారెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకొని ప్రజలకు సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ తహసిల్దార్ సంతోష్ కిరణ్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పది నెలలోనే ఐదు సంవత్సరాల పాలన కనిపిస్తుంది

**తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**భారతీయ జనతా పార్టీ యువ నాయకులు కుమ్మరి మహేష్**



షాద్ నగర్ నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తుంది. కానీ వారు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారు. ఐదు సంవత్సరాలు పరిపాలన 10 నెలల్లోనే కనిపిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలలో ఎంత నమ్మకం కోల్పోయిందో అందరికీ తెలుస్తుంది. అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి, మోసం చేసి ఓట్లు దన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి ఇచ్చిన హామీలను అతి త్వరలో నెరవేర్చాలని లేకపోతే ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరిస్తూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్న ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నా తీరును ప్రజలు గమనిస్తున్నారు. అన్ని వర్గాలకు అన్యాయం చేస్తూ ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం సక్సెస్ అయింది. కానీ ప్రజలకు మాత్రం మేలు చేసే పనిలో ఈ ప్రభుత్వం కనిపించడం లేదు. ఇప్పటికైనా తమ తప్పు తెలుసుకుని , హిందూ దేవాలయ పై జరుగుతున్న దాడులకు క్షమాపణ చెప్తూ , తమకిచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేసుకోకుండా పేద ప్రజలకు ఉపయోగపడేలా వారి పాలన సాగాలని డిమాండ్ చేస్తున్నాను.

# అర్ధరాత్రి వేళల్లో ప్రభుత్వ భూములు ఎర్రమట్టి తవ్వకాలు

- గుట్టలను కరిగిస్తున్న బకాసురులు
- ఎర్రమట్టిని తరలిస్తున్న బ్రోకర్లపై
- చర్యలు తీసుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్



నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రేపల్లి సమీపంలో సర్వే నంబర్ 164/1 ప్రభుత్వ భూమి 6ఎకరాల చుట్టూ కంచ పలకలు వేశి ఆక్రమించుకుని ఎర్రమట్టి తవ్వకాలు చేస్తూ పక్కనే ఉన్న వెంచేర్లకు తరలిస్తున్న బ్రోకర్ పై వెంచర్ల యాజమాన్యం పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. మంగళవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని కొత్రేపల్లి సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధ రాత్రి వేళలో ప్రభుత్వ భూమిలో ఉన్న ఎర్రమట్టి గుట్టలను కరిగిస్తున్న భూ భాకాసురులను పట్టించుకోని అధికారులు నిద్ర మత్తులో ఉన్న సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎక్కడున్నా వెంటనే పర్యటనలు చేసి ప్రభుత్వ భూములు గుట్టలు కాపాడాలి పేర్కొన్నారు. అక్రమంగా వెలుస్తున్న వెంచర్లు పై చర్యలు తీసుకోవాలని లేనిచో భారత కమ్యునిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం జిల్లా ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఎం నాయకులు అక్బర్,శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కరిస్తాం-జిఎం సంజీవ్ రెడ్డి



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్:

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో సర్ఫర్స్ జనరల్ మాజ్దూర్ విధుల కేటాయింపులకు సంబంధించి పై ఏరియా జిఎం సంజీవ్ రెడ్డి వివరణ ఇచ్చారు. విధుల కేటాయింపులు పారదర్శకంగా జరిగాయని అన్నారు. కాళ్ళు చేతులు ఫ్యాక్చర్ లైన కార్మికులకు సంబంధించిన సర్ఫర్స్ విధుల కేటాయింపులు జరుగుతున్నాయి అని అన్నారు. వైద్యులు అధికారుల సమక్షంలో ఇటీవల నిర్వహించిన మెడికల్ పరీక్షకు సమస్యలతో బాధపడుతున్న కార్మికుడి పేరు విడుదల చేసిన ప్రకటనలో లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. కమిటీ అధికారులతో మాట్లాడతానని సదురు కార్మికుడికి న్యాయం చేస్తామని జీఎం సంజీవ్ రెడ్డి తెలిపారు. అయితే సదురు కార్మికుడు మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో అధికారి పదవి విరమణ చేస్తున్నారని అందులో ఒక్కరోజు దీపావళి సెలవు దినం ఉందని ఒక్కరోజులో తనకు న్యాయం ఎవ్వరు చేస్తారని అడగటం కొసమెరుపు.

# బాలుడికి ఆర్థిక సహాయం..



నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ :

మందమర్రి పట్టణానికి చెందిన ఏఐటీయూసీ నాయకుడు కంది శ్రీనివాస్ పద్మావతి దంపతులు ఆర్థిక సహాయం అందిచి అండగా నిలిచారు. మూడు సంవత్సరాల బాబు వరుణ్ ఇటీవల సాంబార్ లో పడి తీవ్ర గాయాలపాలు కాగా శ్రీనివాస్ తన మిత్రులు ఇతరుల నుండి స్వీకరించిన 12,200 రూపాయల విరాళాలను వరుణ్ తల్లిదండ్రులకు అందించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడికి సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

# విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ పై అవగాహన



నీలగిరి వార్త ప్రతినిధి :

విద్యార్థులకు విద్యతో పాటు లైఫ్ స్కిల్ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. బోధన్ పట్టణంలోని లయోలా హైస్కూల్ లో మంగళవారం విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ పై అవగాహన కల్పించారు. కుట్టు శిక్షణ, పులా అల్లకం, ఇంటిలో చేసుకునే వంటలు, చేతి వృత్తుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్, శోభ, ఇంచార్జు శంకర్, గంగామణి, ఉపాధ్యాయులు అనిత, మీనాక్షి, పద్మ, లావణ్య, రేకా, సుజాత స్టాఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు బాత్రూములు లేక యూరిన్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం

- మలమూత్ర విసర్జనకు ఇంటికి వెళ్లవలసిందేనా...?
- త్రాగునీటి సమస్యల్లో ప్రాథమిక పాఠశాల
- ఇంకా పెండింగ్ లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు
- ఉపయోగంలో లేని బాత్రూమ్స్
- నీటి సౌకర్యం లేని తిమ్మారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి





మలమూత్ర విసర్జనకు, బహిర్భూమికి తిమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఇంటికి వెళ్లవలసింది నా...? అని తిమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రజలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం నవాబుపేట్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బాత్రూంలో లేక నాన్న అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. మలమూత్ర విసర్జన ఎక్కువసేపు నిలుపుకుంటే విద్యార్థులకు యూరిన్ ఇన్ఫెక్షన్లు వచ్చి అనారోగ్యానికి గురై అవకాశం ఉందన్నారు. విద్యార్థులు మలమూత్రముకు, బహిర్భూమికి వారి ఇంటికి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఏర్పాటుచేసిన త్రాగునీటి ట్యాంక్‌కు నల్లులు బిగించకపోవడం వల్ల మంచినీరు త్రాగేందుకు విద్యార్థులు వారి స్వగృహం నుంచి తీసుకొని రావడం జరుగుతుందన్నారు. ఉన్న బాత్రూములు కూడా మంచినీటి సరఫరా లేక నాన్న అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన నీటి ట్యాంక్ ను బిగించకుండా ప్రాథమిక పాఠశాలలో ఓ గదిలో ఉంచడం ఎంతవరకు సమంజసం అన్నరు. నీటి సౌకర్యం లేక విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా నాన్న అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వైపు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను, ఉన్నత పాఠశాలలను అభివృద్ధి దశలో నడిపించాలని ప్రయాస పడుతుంటే స్థానిక అధికారుల పర్యవేక్షణ లేక పూర్తిస్థాయిలో పనులు పూర్తి కావడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తిమ్మారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు నీటి ద్వారా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు.

# పలు స్కూళ్లను కాలేజీని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తీర్చాలి
కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు.
తలారి శేఖర్
ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు షేక్ టిప్పు సుల్తాన్.





నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పెట్

నవాబుపేట్ మండల పరిధిలోని పలు స్కూలను అదేవిధంగా కాలేజీలోని సమస్యలు తెలుసుకోవడానికి కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. స్కూల్ ఆవరణంలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తీర్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అదే విధంగా ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని విధాలుగా అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చెయ్యాలని పేర్కొన్నారు విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించి ఉన్నత స్థాయిలో తీసుకువచ్చే విధంగా ఉపాధ్యాయులు కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు ఆహార విషయంలో ఎలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలలో కాలేజీలలో కరెంటు సమస్యలు లేకుండా అదే విధంగా స్నాన గదులు కానీ బాత్రూంలో గాని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు వెంటనే తీసుకునే విధంగా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాళ్ళ తరఫున ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ టీం పనిచేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తలారి శేఖర్, టిప్పు సుల్తాన్, ఎండి అద్నాన్, ఇమ్రాన్ నజీర్, ఎండి నీసర్, ఎండి గౌస్, ఎండి సోయాబ్, బి ఉదయ్, ఎండి జమీర్, భుజంగం, మధుసూదన్ గౌడ్, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించాలి




జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించుటకు ప్రతీ ఇంటింటి సర్వే చేపట్టాలని, ఏ ఒక్క ఇల్లు కూడా తప్పి పోకుండా సర్వే చేయాలని అన్నారు. సర్వే కోసం ఎన్యుమారేటర్ లను నియమించాలని, వారికి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఎన్యుమరెటర్లకు అపాయింట్మెంట్ ఉత్తర్వులు జారీచేయాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రశ్నావళి లోని అన్ని అంశములకు సంబంధించిన వివరాలు ఎన్యుమారెటర్లు సేకరించాలని తెలిపారు. ప్రతీ ఎన్యుమారెటర్ కు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మండల ప్రతేక అధికారులు ఎన్యుమరేషన్ పై పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఏన్యుమరేషన్ కు అవసరమైన సామాగ్రి సమకూర్చాలని తెలిపారు. మండల స్థాయిల్లో ఏన్యుమారెటర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సర్వేను పకడ్బందీగా, పక్కగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సి. పి. ఒ. రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్మూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా సాయి బాబా గౌడ్

నీలగిరి వార్త

ఆర్మూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా సాయి బాబా గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో సాయి బాబా గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం సాయి బాబా గౌడ్ మాట్లాడుతూ ఈ భాద్యతలు అప్పగించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఇందుకు సహకరించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డికి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహర్ బిన్ హందాన్, నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ కేశ వేణు పాల్గొని సాయి



బాబా గౌడ్ ను అభినందించారు.

# అనారోగ్యంతో వ్యక్తి మృతి



ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలం అడవి లింగాల గ్రామానికి చెందిన పోలీస్ శ్రీనివాస్ వయస్సు 43 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఏ ఆసుపత్రిలో చూపించిన నయం కాకపోవడంతో తన భార్యతో చెబుతూ ఆరోగ్యం బాగు కావడం లేదు అని బాధపడుతుండేవాడు ఈనెల 24వ తేదీ నాడు శ్రీనివాస్ భార్య పొలం పనులకు వెళ్లగా ఇంట్లో ఉన్న శ్రీనివాస్ గడ్డి మందు తాగి ఆత్మహత్య కు ప్రయత్నించగా పని నుంచి ఇంటికి వచ్చిన శ్రీనివాస్ భార్య శ్రీనివాసులు గమనించి ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించినారు అక్కడ నుండి డాక్టర్ గారి సలహా మేరకు కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ శ్రీనివాస్ చికిత్స పొందుతూ తేదీ 28 నాడు రాత్రి 10:40 నిమిషాలకు మరణించినాడని ఇట్టి విషయంలో తగు చర్యకై పోలీస్ శ్రీనివాస్ భార్యఅయిన సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసిదర్యాప్తుచేస్తున్నామని పోలీసులు తెలిపినారు.

# మనసున్న అధికారి సంజీవ్ రెడ్డి



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవ్ రెడ్డిని మంగళవారం శ్రీరాంపూర్ ఉపరితల గని వేదికగా ఘనంగా సన్మానించారు. మరో రెండురోజుల్లో పదవీ విరమణ చేయుచున్న జిఎం సంజీవ్ రెడ్డి కార్మికులకు చేసిన సేవలను గని అధికారులు కొనియాడారు. మనసున్న మంచి మనిషి సంజీవ్ రెడ్డి అంటూ అనునిత్యం కార్మికుల సంక్షేమానికి పాటుపడిన అధికారి తమకు ఆదర్శమూర్తి అని అన్నారు. అనంతరం కార్మిక సంఘాలు, కార్మికులు సంజీవ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# నిజామాబాద్ జిల్లా స్థాయి హాకీ జట్ల ఎంపికలు పూర్తి

1న జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి టోర్నమెంట్‌కు సిద్ధం




నీలగిరి వార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహించిన నిజామాబాద్ జిల్లా స్థాయి అండర్ 14, 17 బాల బాలికల జిల్లా జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని జావిద్ భాయ్ మినీ స్టేడియంలో ఈ ఎంపికలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. వీరిని జట్లుగా విభజించి మ్యాచ్ లు నిర్వహించారు. ఈ మ్యాచ్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్టు నవంబర్ 1న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని డీఎస్ఏ మినీ స్టేడియంలో నిర్వహించనున్న నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా స్థాయి టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించనున్నట్లు హాకీ అసోసియేషన్ సెక్రటరీ సదమస్తుల రమణ తెలిపారు. ఈ ఎంపికలకు అసోసియేషన్ సభ్యులు, ఫిజికల్ డైరెక్టర్లు సదమస్తుల రమణ, పింజ సురేందర్, దండుగుల చిన్నయ్య, డాక్టర్ పందిరి స్వామి కుమార్, నగేష్ తదితరులు నిర్ణయితలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గోపిరెడ్డి, పీ ఈ టీ శ్రీకాంత్, పూర్వ క్రీడాకారిణి పి. రాణి, ఉపాధ్యాయుడు ఆకుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.